18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 27 ఫిబ్రవరి 2025 పేజీలు : 12


ప్రధానమంత్రి ఇంటర్ షిప్ పథకంను

## యువత సద్వినియోగం చేసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):

ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకమును యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. భారత ప్రభుత్వం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము రెండవ దశ ప్రారంభమైందని, ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. మిగతా 2లో

## 'బుగ్గ'లో శివునికి ప్రత్యేక పూజలు

చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి
- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఫిబ్రవరి 26)ః మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వికారాబాద్ మండలం బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆలయ పూజరులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు అందజేశారు. మిగతా 2లో

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

- శివరాత్రి పర్వదినం ప్రజలు కోరే కోరికలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తు దీవించాలి
- తెలంగాణ రాష్ట్ర సభాపతి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



తలకొండపల్లి,మేజర్న్యూస్ ( ఫిబ్రవరి 26) : శివరాత్రి పర్వదినం ప్రజలు కోరే కోరికలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తు దీవించాలని తెలంగాణ రాష్ట్ర సభాపతి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మండల పరిదిలోని చెన్నారం గ్రామపంచాయతీ మల్లప్పగుట్ట పై వెలసిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. గురువారం నిర్వహించే మల్లప్ప కడువ కార్యక్రమం ఉత్సవాలలో ప్రత్యేకంగా నిలుస్తుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారికి కల్యాణోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పచ్చని పందిరిలో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సాహ విగ్రహాలను పట్టు వస్త్రాలు ధరించి కల్యాణ మండపనికి తీసుకువచ్చారు. వివిధ గ్రామాల నుండి మహిళలు, భక్తులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి కళ్యాణంలో ఏమి రెడ్డి ప్రియాంక పాండురంగారెడ్డి, ఏమి రెడ్డి గౌరీ శ్రీనివాసరెడ్డి దంపతులు కూర్చున్నారు. మేల తాళాలు వేదమంత్రాలతో అర్చకులు కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. మిగతా 2లో



## విద్యార్థులు విద్యలో రాణించి ఉజ్వాల భవిష్యత్‌ను నిర్మించుకోవాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్
- ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



కందుకూరు, మేజర్న్యూస్ ( ఫిబ్రవరి 26): విద్యార్థులు విద్యలో రాణిస్తూ ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు అన్నారు. చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని బుధవారం మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి అధ్యక్షతన కందుకూరు మండల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభకనభర్చిన విద్యార్థులకు 2500 రూపాయల స్కాలర్‌షిప్‌ను అందించే కార్యక్రమంలో అందెల, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ, ఏకగ్రాతతో చదివితే మంచి మార్కులు సాధించి, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అదిరోహించ వచ్చని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్లబోలు నర్సింహరెడ్డి, మంద పాండు, జిల్లా నాయకులు ఎగ్గిడి సత్తయ్య, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, అంబోజీ శ్రీనివాస్, చెరుకు వెంకట్‌రెడ్డి, మండల నాయకులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్, కళ్లెం చెన్నారెడ్డి, చిలుకల రఘునందన్, సామల దయాకర్‌రెడ్డి, డిల్లీ అనిల్, నర్సింహ, పాండు, అంజనేయులు, శ్రీశైలం నాయక్, రామకృష్ణ, ప్రదీప్ రెడ్డి, మధు, సాయి,సురేష్,తాళ్ల నరేందర్, రవీందర్ ముదిరాజ్, గురు నాయక్ పాల్గొన్నారు.



## హరోం.. హర

- మేడ్చల్ మండలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- పోటెత్తిన భక్తులు - శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



3 లో

ఓంకార నాదంతో మేడ్చల్ మండలం పులకించింది.. మహా శివరాత్రి వేడుకలతో శైవ క్షేత్రాలు అల రారాయి. పరమ శివుడి స్మరణలో భక్తులు తరించారు. మేడ్చల్ మండల వ్యాప్తంగా మహా శివ రాత్రి వేడుకలు బుధ వారం కన్నుల పండువగా జరిగాయి. వేకువజామునే భక్తులు శివాలయాలకు తరలి వెళ్లారు. అర్చనలు, అభిషే కాలతో పూజలు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) :

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**మొదటిపేజీ తరువాయి...** ఈ కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సభాపతి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జాతీయ ఓబీసీ సభ్యులు తల్లోజు ఆచారి, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పొల్యూష్యన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ, టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యాక్షులు మీసాల లక్ష్మినివాస్‌లు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలంటే రాష్ట్రంలో సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, శివరాత్రి పర్వదినం ప్రజలు కోరే కోరికలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆశీర్వదిస్తు దీవించాలని ఆయన అన్నారు. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా, మల్లప్ప గుట్టపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కౌసల్యమ్మ, ప్రెసిడెంట్ మాకం పాండయ్య, చీప్ అడ్వైజర్ ఏమి రెడ్డి శేఖర్ రెడ్డి, సెక్రటరీ పోగూరు మల్లారెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్ళు పెంటారెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీదేవి రఘురాములు, ఏమి రెడ్డి పాండురంగారెడ్డి, జక్కు శ్రీనివాస్ రెడ్డి, రాజలింగం, మాజీ సర్పంచ్ లు స్వప్న భాస్కర్ రెడ్డి, దాసరి కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ వందన శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేట నరసింహ, టిపిసిసి అధ్యక్షులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, ఏ ఎంసి డైరెక్టర్ అజీమ్, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ యాదవ్, జనార్దన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, శంకర్ యాదయ్య, రమేష్ నాయక్, భాస్కర్ రెడ్డి, రాజు, వెంకటయ్య శ్రీనివాస్, తిరుపతయ్య నాయకులు,తదితరులు ఉన్నారు.

## 'బుగ్గ'లో శివునికి ప్రత్యేక పూజలు

### చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్ధించానని పేర్కోన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను, హామీలను అమలు చేసే శక్తి సామర్ధ్యాలను వారికి అందించాలని దేవుడిని కోరుకున్నానని తెలిపారు.సకాలంలో మంచిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిలాపాటి రాజశేఖర్ రెడ్డి,నాయకులు దుద్యాల లక్ష్మన్,రెడ్యానాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్ షిప్ పథకంను యువత సద్వినియోగం చేసుకోవాలి...

**మొదటిపేజీ తరువాయి...**

ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్‌కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయని, 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని తెలిపా. ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలు గుతారని, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకుంటారని అన్నారు. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయని అన్నారు.

ఇంటర్న్ షిప్ పథకానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలని , కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు. pminternship,mca.gov.in పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్షిప్లను ఎంచుకోవాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించవలసిందిగా కలెక్టర్ సూచించారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అందరం కలిసి, ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయం చేద్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఏదేని సమాచారం కోసం 1800 116090 (టోల్-ఫ్రీ) ని సంప్రదించండి లేదా pminternship.mca.gov.inని సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

## భక్తులతో కిటకిటలాడిన రామేశ్వరం

### రామలింగేశ్వర స్వామి దర్శనానికి బారులు తీరిన జన సందోహం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26)

శివరాత్రి పర్వదినాన ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరంలో రామలింగేశ్వర స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామునుండే ఉత్తర రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. శివరాత్రి పండగ నేపథ్యంలో ఉత్తర రామలింగేశ్వర స్వామిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు దర్శించుకుని అబిషేక కార్యక్రమాలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా రామేశ్వరానికి వచ్చే భక్తుల కోసం ఆర్టిసి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటుచేసింది. ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రవాణా సౌకర్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్త కుండా 12 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో జనం రామేశ్వరానికి హాజరవుతుండటంతో షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 11300 మంది పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తులో పట్టణ సిఐ విజయ్ కుమార్‌తో పాటుగా ముగ్గురు సిఐలు, 16 మంది ఎస్‌ఐలు, ఏఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రేత్యక పార్కింగ్ లను ఏర్పాటుచేసి, వాహనాలను దారి మల్లించి ట్రాపిక్ సిఐ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## నంది వనపర్తిలో మార్మోగిన శివ నామస్మరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): ఆలయాలకు ప్రసిద్ధిగాంచిన యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నందీశ్వరాలయం, సిద్దేశ్వరాలయంలో శివునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నంది వనపర్తి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగే నందీశ్వర ఆలయ జాతర మహోత్సవ కార్యక్రమానికి, నంది వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి జాతర మహోత్సవం శివరాత్రి మొదటిరోజు గ్రామంలోని శివాలయల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో మాట్లాడారు. నంది వనపర్తి ఆలయాలకు ప్రసిద్ధిగాంచిన గ్రామంగా అభివర్ణించారు, నందీశ్వరాలయాన్ని, సిద్దేశ్వరాలయాన్ని శోభాయ మానంగా అలంకరించారని, శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివయ్యను భక్తిశ్రద్ధలతో దర్శించాలని, కోరిన కోరికలు తీరుస్తాడని తెలిపారు. నంది వనపర్తి గ్రామం శివరాత్రి పర్వదినం రోజు ప్రత్యేకతను సంతరించుకుంటుందని, మూడు రోజుల జాతర కార్యక్రమం లో చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు, వేలాది భక్తులు నంది వనపర్తి లో పాల్గొంటారని, ఆనాటి నుండి నంది వనపర్తి జాతరకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, యాచారం మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నరసింహ, యాచారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూడెడ్ల వెంకట్ రెడ్డి, కొర్ర అరవింద్ నాయక్, జోగి రెడ్డి, శ్రీశైలం, నంది వనపర్తి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల మండలంలో ఘనంగా శివరాత్రి పర్వదిన వేడుకలు

- ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేసిన ఆలయకమిటి సభ్యులు, భక్తులు
- కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్థానికులు, భక్తులతో కలిసి పూజలు నిర్వహించిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మహాశివరాత్రి పర్వదిన వేడుకలను బుధవారం మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి, ఆర్కపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల పరిధిలోని ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు సాయి బాబ శర్మ , వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో ఆలయకమిటి సభ్యులు, భక్తులు గర్భగుడిలో శివలింగానికి క్షీరాభిషేకంతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్థానికులు, భక్తులతో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి దంపతులు, ఉత్సవకమిటి సభ్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి పూజలు నిర్వహించి ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు ఆచరించారు. ఆయాచోట్ల నిర్వహించిన కార్యక్రమాలలో భక్తులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫీజు చెల్లించటం ఆలస్యమైతే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే...

● ప్రాణాలు తీస్తాం.... ఐదు లక్షలు ఇస్తాం ● ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ● మీరు కనండి... మా దగ్గరకు పంపండి... మేము కాటికి పంపుతాం



శ్రీ చైతన్య టెక్నో స్కూల్

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : సార్లకు ప్రైవేట్ స్కూల్స్ అంటే అమితమైన ప్రేమ ఎందుకో అని విద్యాశాఖ అధికారులపై భారీగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్న ఏసీబీ నిఘా మాత్రం కరువైంది. ఫీజులు కట్టండి, ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్స్ ఇవ్వం అంటు విద్యార్థులను వేధించడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వివరాలు పరిశీలిస్తే మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన అఖిలను పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఫీజు కట్టాలని వేధించడంతో ఈ నెల తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గత కొంతకాలంగా రాష్ట్రంలో జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో కాసుల కోసం పిల్లల ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు ఆయా జిల్లా, మండల విద్య శాఖ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు చనిపోయిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులకు నష్టపరిహారం చెల్లించేసి పాఠశాల యాజమాన్యాలు చేతులు దులుపుకుంటు తల్లిదండ్రుల కన్నీళ్లకు కాసులతోనే కార్పొరేట్ పాఠశాలల మాఫియా కొనేస్తున్నాయి. గత కొంతకాలంగా ప్రైవేట్ పాఠశాలలు తమ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నా ఒక్క చర్య కూడ తీసుకోకపోవడంపై విద్య శాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.


జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి కనిపించడం లేదంటూ ఎస్ఐ అశోక్‌కు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకుడు రాథోడ్ సంతోష్ (ఫైల్ ఫోటో)



శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు(ఫైల్ ఫోటో)



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పై చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు (ఫైల్ ఫోటో)

# బుగ్గ రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి...


బుగ్గ రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26):
చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 30 సంవత్సరాలు తర్వాత మహా శివరాత్రిరోజున తన పుట్టిన రోజు రావడం పట్ల విశ్వేశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొండ మాధవ రెడ్డి ఫౌండేషన్‌ద్వారా పార్లమెంట్ పరిధిలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.2500లు అందించే కార్యక్రమాన్ని బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్దనిర్వహించడంతో పాటు ఆయా మండలాల్లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అట్టి డబ్బులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శివరాత్రి రోజు తన పుట్టిన రోజు రావడం సంతోషంగా ఉందని, దైవ సేవలో విద్యార్థులకు ప్రోత్సహం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఆర్డినేటర్ వడ్లనందు, నాయకులు శ్రీధర్ రెడ్డి, నరోత్తంరెడ్డి,ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు, బీజేపీ నాయకులుపాల్గొన్నారు.

# కీసరలో మహాశివరాత్రి మహోత్సవం

● శివపంచాక్షరి పారాయణంతో భక్తి గానం

కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,26):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కీసర శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సుధా స్వా మి బృందం ఆధ్వర్యంలో శివపంచాక్షరి స్తోత్ర పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రహ దోష నివారణార్థం ప్రత్యేకంగా చేపట్టిన ఈ పారాయణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పరవశతను అనుభవించారు. ఈ సందర్భంగా శంకరాచార్య రచించిన శివానంద లహరి గానం ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సుధా స్వామి బృందంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త నీలిమ, దుర్గా, సాయి, నాగశ్రీ, హరిణి, పద్మ, శారద, నిర్మల, లక్ష్మీబాయి,



తులసి, ప్రవీణ, విజయలక్ష్మి, వసుందర, సుజాత, భారతి, శ్రీనిధి, శాలిని తదితరులు పాల్గొన్నారు.

# హరోం.. హర...

● మేడ్చల్ మండలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ● పోటెత్తిన భక్తులు ● శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) :** మేడ్చల్ మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజాము నుండే భక్తులు శివాలయాలకు వెళ్లి అర్చనలు, అభిషేకాలు, పూజలు చేశారు. మేడ్చల్ పట్టణంతో పాటు మండలంలో శైవక్షేత్రాలు భక్తిభావంతో పులకించిపోయాయి. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు పరమేశ్వరుని మనసారా కొలిచారు. మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. ఉదయం నాలుగు గంటల నుండి ప్రారంభమైన భక్తుల రద్దీ అర్ధరాత్రి వరకు ఏకధాటిగా కొనసాగింది. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలో నిలబడీ పర మేశ్వరుని దర్శించుకున్నారు.

## నా పైన వస్తున్న తప్పుడు కథనాలను నమ్మవద్దు

● కొందరు దుర్బుద్దులు బోగస్ ప్రచారం చేస్తున్నారు ● నేను హైదరాబాద్‌లోనే ఉన్న.. ● తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 26)ః వికారాబాద్ జిల్లా తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బుధవారం నాడు ఒక్క వీడియో విడుదల చేశారు. రోహిత్ రెడ్డి నీ దుబ్బాయ్‌లో పోలీస్‌లు అరెస్ట్ చేశారు అని తొలి వెలుగు, తదితర కొన్ని ఛానల్స్‌లో వార్తలు వచ్చాయి. దింతో సోషల్ మీడియాలో అల్చల్ కావడంతో మాజీ ఎమ్మె ల్యే స్పందించారు. నేను దుబ్బాయ్‌లో లేను అని హైదరాబాద్ నగరంలోని మణికొండలో గల తన నివాసంలో ఉన్న అని వెల్లడించారు. కొందరు గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తు న్నారు అని, నేను అందరికీ అందుబాటులో ఉన్న అని అన్నారు తాండూరు కు చెందిన వారు కూడా చాలా మంది వచ్చి కలిశారు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి మహా శివ రాత్రి పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## మహాశివరాత్రి సందర్భంగా సోలిస్ ఆసుపత్రుల విశేష సేవలు

● లక్ష మంది భక్తులకు అన్నదానం, నీరు, పండ్లు పంపిణీ!



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,26): మహాశివరాత్రి కీసర గుట్ట బ్రహ్మోత్సవాల వేడుకల సందర్భంగా భక్తులకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలను సోలిస్ కంటి ఆసుపత్రి మరియు అనుబంధ సంస్థలు చేపట్టాయి. బుధవారం మహా శివరాత్రి రోజున లక్ష మందికి పైగా భక్తులకు పాలు, పండ్లు, మంచినీరు అంద జేసి తమ సామాజిక బాధ్యతను చాటారు.ఈ కార్యక్రమంలో సోలిస్ కంటి ఆసు పత్రి చైర్మన్ రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామ రావు, సోలిస్ డైరెక్టర్స్ తులసి రామ్, మహేష్, హెల్త్ అడ్డా హాస్పిటల్ చైర్మన్ డా.కోటేశ్వర్ రావు మరియు ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల కోసం ఉచిత సేవలు అందించడం పట్ల సోలిస్ ఆసుపత్రి యాజమా న్యం హర్షం వ్యక్తం చేసింది. "సేవే పరమధ ర్మం" అనే సూత్రంతో భక్తులకు మానవతా సేవ చేస్తూ, తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశంసించా రు. "పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే కీసరగుట్టలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి" అని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్ నోముల గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా పల్లాటి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కందకట్ల ఇంద్రారెడ్డి
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మాదరమోని హరీష్, ప్రధాన కార్యదర్శిగా పల్లాటి రమేష్ ఎన్నిక
- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య,
- మాజీ సర్పంచ్ మేడ మల్లేష్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం





పల్లాటి రవీందర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు



కందకట్ల ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : మండలంలోని నోముల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ గ్రామ కమిటీని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మేడ మల్లేష్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి, కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పల్లాటి భాస్కర్, దూసరి శ్రీనివాస్ గౌడ్, సలహాదారునిగా మేడ మల్లేష్‌లను ఎన్నుకున్నారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులుగా మాదరమోని హరీష్, పల్లాటి రమేష్ , కార్యదర్శిగా రాసుల మహేష్, ఉపాధ్యక్షులుగా ఐతరాజు రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చూస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకొని ఐక్యమత్యంతో పనిచేస్తామని చెప్పారు. మా నియామకానికి సహకరించిన సీనియర్ నాయకులకు, మాజీ సర్పంచ్‌లకు, మాజీ ఎంపీటీసీలకు నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చింతపల్లి శ్రీనివాస్ రెడ్డి, భర్తల శ్రీశైలం, పల్లాటి జంగయ్య, పల్లాటి బాలయ్య, నాయకులు ఉపేందర్ రెడ్డి, కందకట్ల జైపాల్ రెడ్డి, గంట కృష్ణ, ఎంపల్ల తిరుమల్ రెడ్డి, ఎండీ రియాజ్, పల్లాటి రాములు, రాజు, మంగళారం మహేష్, మైసయ్య, పల్లాటి రవి, ఎర్ర శివ, పల్లాటి ప్రశాంత్, కసరమోని రాజేష్ యాదవ్, శ్రీకాంత్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం

–పేద విద్యార్థులకు కొండా మాధవరెడ్డి ట్రస్ట్ చేయూత – ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26) : దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమవుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీ హాజరై పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఎంపీని పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈసందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పేదలకు అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు చేపట్టిందన్నారు. దేశానికి మంచి పాలన మోడీతోనే సాధ్యమవుతుందన్నారు. పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా చేయూతానందిస్తామన్నారు. చేవెళ్లలో పేద విద్యార్థుల కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని, నిర్వాహణకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున రూ. 2లక్షలు అందజేసినట్లు చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని 5మండలాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన టాఫర్ విద్యార్థులకు రూ. 2500 చొప్పున చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రాసేనారెడ్డి, యువనాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆంజనేయులు, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, దళితమోర్చా మండల అధ్యక్షులు ఆశోక్,మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు మధుకర్‌రెడ్డి, అభిలాష్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కన్నులపండువగా స్వామివారి కళ్యాణం

- గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయం
- శివాలయాల్లో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26): చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయాయి. బుధవారం తెల్లవారు జాము నుంచే శివాలయాల్లో భక్తుల తాకిడి నెలకొంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించిన భక్తులు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకుని ఉపవాస దీక్షలు చేపట్టారు. సాయంత్రం వేళలో ఉపవాస దీక్షలు విరమించేందుకు శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం ఆవరణలోని శివాలయంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉపవాస దీక్షలు విరమించి మొక్కులు చెల్లించి శివలింగానికి అభిషేకాలు, పూజలు చేసి దర్శించుకున్నారు. ఉపవాస దీక్షలను దృష్టిలో ఉంచుకుని పండ్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా పండ్ల ధరలు పెంచడంతో ఉపవాసం విరమించే భక్తులు పండ్లు కొనేందుకు ఇబ్బందులు పడ్డారు.

కన్నులపండువగా స్వామివారి కళ్యాణం....

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని దేవస్థానం ధర్మకర్తలు వామనాచార్యులు, పూజారి కన్న పంతులు ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో కళ్యాణ మండపానికి తీసుకువచ్చి వేధడితుల మంత్రోచ్ఛరణలతో, మంగళవాయిద్యాలతో దేవాలయం పూజారులు కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులు కట్నకానుకలు సమర్పించుకున్నారు. గోవింద నామస్మరణతో దేవాలయం మర్మోగింది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ ప్రజాప్రతినిధులు, పూజారి వైభవ్, గ్రామపెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభోశంకర

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): హరహర మహాదేవ శంభోశంకర అంటూ... శివనామ స్మరణతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రిని పురస్కరించకుని మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ఉదయం నుండే భక్తులు దేవాలయాలకు వెళ్ళి శివలింగాలకు అభిషేకాలు చేసి పునీతులయ్యారు. మండలంలోని కందుకూరు శివాలయంలో శివపార్వతుల కళ్యాణం ఎడ్ల మహేంద్ దంపతులు వైభవంగా నిర్వహించారు. భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెబ్బడగూడ శివరామాంజనేయ ఆలయంలో భక్తులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మడవెల్లి,కొత్తూర్,తిమ్మాపూర్, నేదునూరులోని శివాలయాలలో భక్తులు స్వామీ వారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు.

# శ్రీ చైతన్య పాఠశాల అమీర్‌పేట్ జోన్‌లో క్రీడా ఉత్సవాలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని ఉమెన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ఎం సుబ్బారాజ్ అన్నారు. సన్‌సిటీ శ్రీ చైతన్య పాఠశాలలో అమీర్‌పేట్ జోన్ క్రీడా ఉత్సవాలను ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనితల ప్రోత్సాహంతో డాక్టర్ బీఎస్ రావు స్మారక క్రీడా ఉత్సవాలను సన్‌సిటీ పాఠశాల ప్రాంగణంలో 24,25 వ తేదీలలో ఆల్ ఇండియా రిసోర్స్ పర్సన్ శ్రీ రాజశేఖర్ పర్యవేక్షణలో అమీర్‌పేట్ జోన్ పాఠశాలల ప్రిన్సిపల్స్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బరాజ్ మాట్లాడుతూ.. క్రీడల ప్రాధాన్యతను వివరించారు. క్రీడలు, పిల్లల మానసిక, శారీరక వికాసానికి ఎంతో అవసరమని తలిపి ప్రోత్సహించారు. ఈ మేరకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ప్రోత్సాహంతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వివరించారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- శివరాత్రి సందర్భంగా పాంబండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవేల్కిచర్ల శివారులో కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తన సతీమణి ఉమారెడ్డితో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలంతా శివుని కృపతో క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఆలయ కార్యనిర్వక అధికారి బాల నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు విఠల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్ నాయక్, భరత్ రెడ్డి, రాంచంద్రయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, మొగులయ్య, ఎల్లయ్య, ఆలయ అర్చకులు దశరథం, పాండు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

# పెద్దేముల్‌లో ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- 10వ తరగతి ఉత్తమ విద్యార్థులకు చెక్కుల పంపిణీ



పెద్దేముల్‌లో ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26)ఃభారతీయ జనతా పార్టీ నాయకుడు, చెవేళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు వీరేశం , జిల్లా కార్యవర్గ సభ్యుడు దొడ్డ సంధీఫ్‌కుమార్ అధ్వర్యంలో బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం పేర జెకె ఎంఆర్ పౌండేషన్ ద్వార ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింతదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉత్తమ మార్కులు సాధించిన 10వ తరగతి పేద విద్యార్థులకు రూ. 2500 చోప్పున చెక్కులు పంపిణి చేశారు. చెవేళ్ల పార్లమెంట్ పరిదిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు పెద్దేముల్ మండలంలో 9మంది విద్యార్థులకు ఒక్కరికి రూ. 2500 చోప్పున చెక్కులు అందచేయడం జరిగిందని సంధీఫ్‌కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరాంరెడ్డి , రమేష్‌సాగర్, యాదయ్య గౌడ్, రామచందర్,ప్రదీఫ్, ఆంజి ,సంతోష్, ప్రవీణ్, క్రిష్ణ, శివరాజ్, రాము, నరేష్‌తో పాటు పలు గ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.



పేద విద్యార్థులకు చెక్కుల పంపిణి చేస్తున్న సంధీఫ్‌కుమార్

# గొప్ప ప్రజా సేవకుడు చేవెళ్ల ఎంపి కొండా

- అభివృద్ధిని సాధించడంలో దిట్ట
- బీజేపీ రాష్ట్ర నేత రమేష్ కుమార్ వెల్లడి



బహుమతులు ఇస్తున్న రమేష్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 26)ః చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎంపి, బీజేపీ పార్టీ సీనియర్ నేత ఐన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గొప్ప ప్రజా సేవకుడు అని, అభివృద్ధి ని సాధించడంలో ఎంతో దిట్ట అని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తాండూరుకు చెందిన ఉప్పరి రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఎంపి కొండా జన్మదినం సందర్బంగా తాండూరులొ బుధవారం నాడు వివిధ చోట్ల పలు కార్యక్రమాలు చేపట్టారు. జస్టిస్ కొండా మాధవ రెడ్డి పౌండేసన్ ద్వారా ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సహకంగా చెక్‌లు పంపిణీ చేశారు. జిల్లా మాతా శిసు అస్పత్రిలొ అల్పాహారం వితరణ చేసి, గంజ్ అసోసియేషన్ హల్‌లొ కేక్‌లు కట్ చేసి కొండా బర్త్ డే ను ధూమ్ ధామ్ గా జరుపుకున్నారు. ఈ సందర్బంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ... కొండా నిస్వార్ధమైన గొప్ప ప్రజా సేవకుడు అని అన్నారు. ఎన్నో ఏళ్ల నుండి కొండా మాధవ రెడ్డి ట్రస్ట్ ద్వార సేవ కార్యక్రమలు చేస్తున్నారు అని అన్నారు. సేవ ల తో పాటు అభివృద్ధి ని సాధించడంలో ముందు ఉంటారని ఉమ్మడి రంగా రెడ్డి, ముఖ్యం గా వికారాబాద్ జిల్లా లొ ని రోడ్లకు కోట్లాది రూపాయలు సాధించారని రమేష్ కుమార్ పేర్కొన్నారు. కోట్ పల్లీ ప్రాజెక్టు లొ బొట్లు పెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించారు అని అన్నారు. కొండా బర్త్ డే సందర్బంగా ప్రతి చోట వేడుకలు జరుపుకోనడం అభినందనీయం అని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్ధానాల్లో జెండా ఎగురావేస్తుంది అని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమాలల్లో బీజేపీ పార్టీ నేతలు గాజుల శ్యాంంతు, బాలి శివకుమార్, మల్లేశం, మహిళ మోర్చా నా యకురాలు శ్రీమతి సాహు శ్రీలత, నేతలు, చంద్రశేఖర్, మల్లేష్ యాదవ్, పాండు, కృష్ణ, ప్రకాష్, రాజు, సంగమేశ్వర్, ప్రభాకర్ గౌడ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

## శివనామస్మరణతో మారుమేగిన శివాలయాలు...

- శివాలయాల వద్ద కిట కిట లాడిన భక్తులు



పెద్దేముల్ శంభులింగేశ్వర దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26)ఃమహశివరాత్రి పర్వదినం సందర్భంగా బుదవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి – అంబురామేశ్వర, పెద్దేముల్ – శంభులింగేశ్వర దేవాలయంతో పాటు కందనెల్లి, గాజీపూర్, జనగాం, ఇందూరు పరిసరాల్లోని శివాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దేవాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. దేవాలయాలకు రెండు రోజుల ముందు నుండి ఆలయ కమిటి సభ్యులు, భక్తులు రంగు రంగుల లైట్లు ఏర్పాటు చేశారు. భక్తులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి. శివుడికి ప్రీతిప్రాత్రమైన బిల్వపత్రాలను సమర్పించుకుని ప్రత్యే పూజలు చేశారు. మరోవైపు ఉప వాస దీక్షతో ఉన్న భక్తులు వచ్చి ఆర్చకులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

పెద్దేముల్ శంభులింగేశ్వర దేవాలయంలో.....

## 1116 సహస్ర దీపార్చన

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26)ఃమహశివరాత్రి పర్వదినం సంద ర్భంగా బుధవారం మండల కేంద్రంలోని శంభులిగేశ్వర దేవాలయంలో సాయంత్రం 7.30 నిమిషాలకు 1116 దీపాలతో భక్తులు అర్చకులచే పూజలు చేసి సహస్ర దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓ దీపం వెలిగిస్తే వెయ్యి దీపాలు వెలిగించిన వారు అవుతారని, చేసిన పాపాలతో పాటు మానసిక తొలగిపోతుందని పురోహితులు గుడాచారి పంతులు తెలియచేశారు. సుమారు 16ఏళ్ల పై నుండి పెద్దేముల్ శంభులింగేశ్వర దేవాలయంలో సహస్ర దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గోని దీపాలను వెలిగించారు.



పెద్దేముల్ శంభులింగేశ్వర దేవాలయంలో 1116 సహస్ర దీపార్చన దీపాలు వెలిగిస్తున్న భక్తులు.

## గాడిబావి శివాలయంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పూజలు



కొడంగల్, ఫిబ్రవరి 26 (మేజర్‌న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బుధవారం స్థానిక గాడిబావి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రతీ ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, శాసంరామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, భీములు, కోట్ల యాదగిరి, కోట్ల మహిపాల్, రవిగౌడ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అభినందనీయం

- కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ సహకారంతో 4 సిసి కెమెరాల ఏర్పాటు
- సిసి కెమెరాలను ప్రారంభించి గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించిన కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): శాంతిభ్రదల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖకు ప్రజలందరి సహకారం అభినంధణీయమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. దొంగతనాల నివారణ, ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు అహర్నిషలు చేస్తున్న కృషి చేస్తూ ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, షాపులు, వర్తక, వాణిజ్యకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్న పోలీసుశాఖ పిలుపుకు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు సహకారం అందించడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాండగూడెం గోవర్ధన్‌గౌడ్ ఆర్థిక సహకారంతో స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన 4 సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ ఎస్.ఐ, పోలీసులతో కలిసి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

★ జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన...అందెల

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాదర్గుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ హాజరై, బిజెపి శ్రేణులు అందరికీ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందెల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ శిశుమందిర్లలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్ ల చెక్కులను అందించారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజులలో ఏదో ఒకరకంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్




కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి ,రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ ,నంద ,ఆడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు. హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి, రాత్రి 8 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి పూజలు

★ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి గర్భగుడిలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయకమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు
- సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్
- రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాచకొండలోని హజ్రత్ గాలిఫ్ దర్గాలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం మల్‌రెడ్డికి ఉందన్నారు. కావునా ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల బాషా, ఎండీ రహీం షరీఫ్, బైకని నరేందర్ యాదవ్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

★ మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ శివాలయంలో బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన కాశిబుగ్గ శివాలయంలోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన బాలాపూర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట వెంక టాపురం గ్రామ సరి హద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి కి బుధవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ జానీ భాష, ఆలయ కమిటీ అధ్యక్షులు సిలివేరి సాంబశివ, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం

- శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్న కొడంగల్ జడ్జి దంపతులు



హోమం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః మండలం తాండూరు నియోజకవర్గం పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న జుంటుపల్లి చివరలో దట్టమైన అడవి ప్రాంతంలో త్రేతాయుగంలో స్వయంభుగా జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో (బ్రహ్మసూత్రం కలిగిన మహా శివలింగం)ప్రజలు మహాశివరాత్రి పర్వదినం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా శివనామస్మరణలతో శైవక్షేత్రాలు మార్మోగాయి శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా సాగింది.శివాలయ మహామండపంలో పార్వతీ, పరమేశ్వరులను పట్టు వస్త్రాలు,ముత్యాలు, వజ్రాభరణాలు,వివిధ రకాల పూలమాలలతో దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అలంకార సేవ, శివపార్వతుల కల్యాణ పట్టు వస్త్రాలను వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో ఆలయం వరకు విగ్రహమూర్తులను ఊరేగించిన అర్చకులు సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలిపూజలతో అర్చకులు కల్యాణతంతు ప్రారంభించారు. రామలింగేశ్వరుడికి కల్యాణ పట్టు వస్త్రాలను అందజేశారు, పరమేశ్వరుడికి యజ్ఞోపవీతధారణ పర్వాలు జరిపిన అర్చకులు జీలకర్రబెల్లం, కన్యాదాన తంతు నిర్వహించారు.వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మవారి మెడలో పరమేశ్వరుడు మాంగల్యధారణ చేశారు. స్వామి,అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను అర్చక,వేద పండితులు వేదోక్త పఠనాల నడుమ అలంకరింపజేసే ఆధ్యాత్మిక ఘట్టాలు భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా కొనసాగాయి. శివపార్వతుల కల్యాణ వేడుకలను పురోహితులు హైదరాబాద్ ప్రవీణ్ స్వామి,రామస్వామి దేవస్థాన ప్రధానార్చకులు వరదరాజ్ జోషి,రాజు స్వామి,వేదపండితులు నిర్వహించగా..ఆలయ అనువంశిక ధర్మకర్తలు, డాక్టర్ రవీందర్ రావు,పార్థసారథి రావు,హన్మంత్ రావు, ఆలయ కొడంగల్ జడ్జి ఈవో రాజేందర్ రెడ్డి,అన్నదానం నిర్వహించిన భక్తుడు దుద్యాల మండలం సంగయిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,రవిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మాచారి,తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మంగళసూత్రం భక్తులకు చూపిస్తున్న పురోహితులు

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో

# రాబోయే రోజుల్లో గ్రామాలకు మరిన్ని నిధులు...

- కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దేముల్ మండల ఖానాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26)ఃతాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హయంలో గ్రామీణ ప్రాంత పల్లెల అభివృద్ధికి రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు గ్రామాలకు రాబోతున్నాయని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల ఖానాపూర్ గ్రామంలో రూ.4లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామ పంచాయతి అభివృద్ధికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వార రూ. 2కోట్ల 95లక్షల నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల అభివృద్ధి కి కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికే దక్కుతుంద న్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి , పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, పెద్దేముల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్, మంబాపూర్‌కాంగ్రెస్ పార్టీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ మల్లెశంతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# గాడిబావి శివాలయంలో తిరుపతిరెడ్డి ప్రత్యేక పూజలు

కొడంగల్, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. బుధవారం స్థానిక గాడిబావి శివాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నర్సిములుగౌడ్, రఘువర్ధన్‌రెడ్డి, వెంకట్రావ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, నర్సిములునాయుడు, రాంచంద్రారెడ్డి, దస్తప్ప, సయ్యద్ అశ్వాఖ్, సాయికుమార్, అశోక్, రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

## మోమిన్‌పేట్ హెల్ప్ ఆల్ అనాధాశ్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః మండలంలోని జెడ్పిఎచ్ఎస్ పాఠశాలల్లో ఉన్నత మార్కులు సాధించిన పేద విద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక చెక్కులను వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు అందజేశారు. కేక్ కట్ చేసి చిన్నారుల మధ్య ఎంపీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆశిరెడ్డి, మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాడిబావి శివాలయంలో ప్రత్యేక పూజలు



కొడంగల్, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్):
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక గాడిబావి శివాలయంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26)ః దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాతృమూర్తి కుదురుమాళ్ళ రామచేంద్రమ్మ (80) అనారోగ్యంతో నాలుగేళ్లుగా మంచానికే పరిమితమై మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకు మృతి చెందారు. బుధవారం మధ్యాహ్నం దోమలో జరిగిన అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డిలు పార్టీ నాయకులతో కలిసి అంతిమ యాత్రలో చివరి వరకు పాల్గొని మట్టి వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ డీసీసీబి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి పార్థివాదేహానికి నివాళులు అర్పించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మల్లేశం, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్,మచ్చేందర్ రెడ్డి,నాయకులు బిచ్చిరెడ్డి,ఆంజనేయులు,కృష్ణరెడ్డి,వార్ల రమేష్,సూర్య ప్రకాష్ రెడ్డి,శశిధర్ రెడ్డి,సంతోష్,శ్రీనివాస్ రెడ్డి,మైనొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# భూకైలాస్‌లో మహరాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ పూజలు

● ప్రత్యేక హెలిక్యాప్టర్ ద్వారా భూకైలాస్‌కు రాక
● మంత్రికి స్వాగతం పలికిన శంకర్ నాయక్ పవార్, భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్


మహరాష్ట్ర మంత్రి దంపతులను సన్మానిస్తున్న వాసు పవార్ నాయక్.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26): మండల పరిధిలోని అంతారంతండా వద్ద ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం భూకైలాస్‌లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహరాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మహరాష్ట్ర నుంచి విమానంలో బేగంపేటకు చేరుకున్నారు. బేగంపేట్ నుంచి ప్రత్యేక విమానంలో మహరాష్ట్ర నీటి, నేల సంరక్షణ శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ కుటుంబ సభ్యులు భూకైలాస్‌కు 12:30 నిమిషాలకు చేరుకున్నారు. అలిండియా బంజరా సంఘం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శంకర్ నాయక్ పవార్, భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్ మహరాష్ట్ర మంత్రికి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి తన కుటుంబ సభ్యులతో నీటి మార్గం ద్వారా 12 శివలింగాలకు పూజలు చేశారు. అనంతరం శివుడి విగ్రహాన్ని దర్శించుకొని హోమం నిర్వహించారు. అనంతరం మంత్రి సంజయ్ రాథోడ్ మాట్లాడుతూ.... భూకైలాస్ దేవస్థానం ఆధ్యాత్మిక వాతవారణంలో నిర్మించారన్నారు. దేవాలయం చాలా బాగుందని కితాబుఇచ్చారు. ఆ తర్వాత సాయంత్రం 3:20 నిమిషాలకు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.మహరాష్ట్ర మంత్రి రాక సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణరెడ్డి, సీఐలు సంతోష్, నగేష్, ఎస్ఐ రమేష్‌లు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. హెలికాప్టర్‌ను చూసేందుకు జనాలు బారులు తీరారు.


మహరాష్ట్ర మంత్రి కి స్వాగతం పలుకుతున్న వాసు పవార్ నాయక్.

# విద్యార్థులు విద్యాలో రాణించాలి : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి


మహేశ్వరంలో విద్యార్థులకు చెక్కును అందజేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి26): విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోదించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు యదిష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు విశ్వేశ్వర్ రెడ్డి హాజరై జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరిట గత సంవత్సరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అగ్రస్థానం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌తో కలిసి స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య, కిసాన్ మోర్చ జిల్లా ప్రదాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచులు సురేష్, శంకర్, రఘుపతి గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు దేశ్యా నాయక్, మునావత్ దేవేందర్, చింటూ, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు మందపాండు మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి బిజెపి, బీజేవైఎం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

★తుక్కుగూడలో... తుక్కుగూడ మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరిట గత సంవత్సరం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అగ్రస్థా నం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవేందర్‌రెడ్డి, ఎరుకల శివకుమార్‌గౌడ్, జపాల సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్ ,వెంకట్‌రెడ్డి, అంబోజీ శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడలో చెక్కును అందజేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

# వీడిన కోటమర్పల్లి వృద్ధురాలి హత్య కేసు మిస్టరీ

● డబ్బు..బంగారం కోసం వృద్ధిరాలిని చంపి బావిలో పడేశారు ● కేసు దర్యాప్తులో ముగ్గురు నిందితులను పట్టుకున్న పోలీసులు ● నింధితుల నుంచి బంగారంతో పాటు రూ.21వేయి స్వాధీనం ● వివరాలు వెల్లడించిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26):గత 3 రోజుల క్రితం కోట్ మర్పల్లిలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలును బావిలో పడేసి హత్య చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో వినోద అనే వృద్ధురాలు ఒంటరిగా ఉంటుంది.ఇద్దరి కూతుర్లకు పెళ్లి చేయగా, భర్త కరోనా సమయంలో మరణించాడు. పేకాటకు,మద్యానికి బానిసై సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో అదే గ్రామానికి చెందిన రాజు,షఫీయుద్దీన్, నర్సింలు అనే ముగ్గురు ఈ నెల 24న తోకల వినోద ఇంట్లో దొంగతనం చేయాలని నిర్ణయించుకొని గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించారు.శబ్దం కావడంతో మృతురాలు నిద్రలోంచి మేల్కొని బయటి లైట్ వేసి బయటికి వచ్చి నిందితులను చూడడం జరిగిందన్నారు.తమ బండారం బయటపడుతుందనే ఆలోచనతో ఎలాగైనా ఆమెను చంపి తన దగ్గర ఉన్న బంగారంతో పాటు డబ్బులు దొంగతనం చేయాలనుకున్నారు.ముందుగా ఆమె మెడలో ఉన్న బంగారం లాకెట్ లాక్కొని ఆమెను బావిలో పడేశారు.అనంతరం నిందితులు మృత్యురాలు ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్నటువంటి రూ.21 వేలు దొంగతనం చేసి అట్టి బీరువాకి నిప్పు అంటించడం జరిగింది.ఈ సంఘటన పై మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పోలీసులు ఒక బృందంగా ఏర్పడి అదే గ్రామానికి చెందిన ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరిగారని పోలీసులకు విచారణలో తెల్పడంతో చకచక్యంగా ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలి వినోదను మేమే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారన్నారు.నిందితుల నుండి ఒక బంగారం లాకెట్ రూ.21 వేయి నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు.ఈ హత్య కేసులో ఏ -1గా ఉన్న రాజు అనే నిందితుడిపై 2014లోనే తల్లిని రాయితో కొట్టి చంపిన కేసులో జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఇట్టి కేసును చేదించడంలో చాకచక్యంగా పని చేసిన మోమిన్ పేట్ సిఐ నవీన్ కుమార్, సిసిఎస్ సీఐ బలవంతయ్య,సిసిఎస్ టీం, మోమిన్‌పేట్ ఎస్సై అరవింద్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్స్ చంద్రకాంత్ రెడ్డి,షరీఫ్, శ్రీనివాస్,జావిద్‌లను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.వీరికి రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.


మీడియాకు నింధితులను చూయిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.

## మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్నా ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

● పట్నంను ఘనంగా సన్మానం చేసిన పలువురు


శివ రాత్రి వేడుకల్లో పాల్గొన్నాప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 26)ః
తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల జరిగిన మహా శివ రాత్రి పండుగ వేడుకల్లో బుధవారం నాడు ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు పలువురు నేతలు, అధికారులతో కలిసి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని కోటేశ్వరదేవాలయం, బసవేశ్వర్ నగర్‌లోని చేరువేంటి ఈశ్వరుని గుడిలో, భూకైలాష్‌లా జరిగిన శివ రాత్రి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహేందర్ రెడ్డి పేరు మీద పూజారులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలుఅంద జేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శివుని ఆశీర్వాదంతో అంత మంచి జరుగాలి అని అన్నారు. తాండూరు ప్రాంతంలొ శివరాత్రి పండుగను అంగరంగా వైభవంగా జరుపుకోవడం అభినందనీ యం అని పట్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటీ రాష్ట్ర సమన్వయ కర్త కరణ మ్ పురుషోత్తం రావు, నేతలు గడ్డ ల రవీందర్, బిర్కెట్ రఘు, భగవాన్, సిద్దు, శివానంద్, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వృద్ధురాలు మృతి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) ఆమనగల్లు పట్టణ సమీపంలోని సూర్య లక్ష్మి కాటన్ మిల్లు ఆవరణలో జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి బైక్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ చెప్పారు. ప్రమాదంలో రోడ్డు దాటుతున్న హైదరాబాద్ సరూర్నగర్‌కు చెందిన విజయమ్మ (67) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. నిందితుడు ఎండి ఆసిమ్ బైకును అతివేగంగా, నిర్లక్ష్యం గా డ్రైవ్ చేసి ప్రమాదానికి కారకుడయ్యాడని ఆయన వివరిం చారు. బుధవారం మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై వెంకటేష్.

## నార్సింగి మచిలేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దంపతులు


స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : ఆ పరమేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల శ్రీ వీరభద్ర మచిలేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిమాన్వితమైన ఆ పరమశివుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.

# కుల్కచర్లలో ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



కేక్ కట్ చేస్తున్న ప్రహ్లాద్ రావు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):కుల్కచర్ల మండల కేంద్రంలోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, జేకేయంఆర్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జేకేయంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 13 మంది టెన్త్ క్లాస్ టాప్ విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి రూ. 2వేల 500 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల విద్యాభిన్నతికై ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, చంద్ర లింగం, శ్రీశైలం రాష్ట కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మొనాచారి, రామకృష్ణ, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు కాట్రావత్ మహేష్ నాయక్, ఓబిసి మోర్చ మండలం అధ్యక్షులు చలివేంద్ర మహేష్, మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్, యువ నాయకులు వెన్న చెడు రాజు, మొగులయ్య, ధనుంజయ్, గాదె మల్లేష్, పోమల నరేష్, బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు.

# ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 26): దోమ మండల కేంద్రంలో భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొంగు మల్లేశం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జె కె ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 మంది టెన్త్ క్లాస్ టాప్ విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి 2500/- రూపాయల చెక్కులు పంపిణి చేశారు. పుట్టినరోజు వేడుకలు మంది మార్బలంతో, వందల కార్లు ర్యాలీలు తీసే నాయకులను మనం చూస్తూ ఉంటాం కానీ, సాదాసీదాగా బీద విద్యార్థులకు ప్రతి సంవత్సరం సహాయం చేస్తూ ఆదుకునే వ్యక్తి విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డి అని అన్నారు. అనుక్షణం చేవెళ్ల అభివృద్ధి ఆకాంక్షించే ప్రజల మనషి మన ఎంపీ మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన వంతు సహాయంగా పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే ఒక దృఢమైన సంకల్పాన్ని తీసుకొని ముందుకు సాగుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొరల ఆనంతయ్య ,ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్, రాజు, అశోక్, మహేష్, శ్రీధర్ శ్రీకాంత్, బాబు, నందు, శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా శివ రాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- నేతలతో కలిసి వివిధ టెంపుల్స్‌కు వెళ్లిన బుయ్యని

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మహా శివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం నాడు తాండూరు పట్టణంలోని వివిధ దేవాలయలను సందర్శించారు. పలువురు నేతలతో కలిసి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు పట్టణంలోని చేరువేంటి ఈశ్వరా దేవాల యం, కోటేశ్వర టెంపుల్, భావిగి భద్రేశ్వర్ స్వామి తదితర దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఆయా దేవాలయాలపూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహా శివుని ఆశీర్వాదంతో అందరికీ మంచి జరుగాలి అని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు ధార సింగ్, ప్రభాకర్ గౌడ్, నర్సిములు, భద్రేశ్వరటెంపుల్ టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# తాండూరు మండలంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు...

- భూకైలాస్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బిఎంఆర్.

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) :తాండూరు మండల పరిధిలోని భూకైలాస్ దేవాలయంలో వెలిసిన శివలింగానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇంత అద్భుతంగా ఏర్పాటుచేసిన భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్,శంకర్ పవర్ నాయకులకు అభినందించారు.తాండూరు నియోజకవర్గంలోని శివాలయాన్ని అతి పెద్దగా నిర్మించిన ఘనత వీరికి దక్కిందని తెలిపారు.ఆయన వెంట డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మేస్త్రీ,మాజీ జడ్పీటీసీ ధారాసింగ్,తదితరులున్నారు.

★భూ కైలాస్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి....
భూకైలాస్‌లో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ నీరజ బాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ దంపతులు.

# బ్రహ్మ కుమారీలు చేస్తున్న అధ్యాత్మిక సేవలు అభినందనీయం

- వారి సేవలకు అండగా ఉందాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



శ్రీనివాస్ రెడ్డినీ సన్మానం చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): బ్రహ్మ కుమారీలు చేస్తున్న అధ్యాత్మి క సేవలు అభినందనీయం అని, వారు చేస్తున్న సేవలకు అండగా ఉందాం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని బ్రహ్మ కుమారి సమాజంలో బుధవారం నాడు మహా శివ రాత్రి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వారు చేస్తున్న సేవలు సూపర్ అని, ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి అని, శాంతి, ప్రేమ, పరోపకారం, లాంటి సద్గునలను పెంపొందించు కోవాలి అని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీలు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శనంగా తీసుకోవాలి అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సేవ కార్యక్రమాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ మాజీ చెర్మన్ లక్ష్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పేందుకు బీసీలు సిద్దంగా ఉన్నారు....

- మండలంలో బీసీలను ఏకం చేస్తా
- బీఆర్ఎస్ మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్



వికారాబాద్,మేజర్న్యూస్(ఫిబ్రవరి26):స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని,మండలంలో బీసీలను ఏకం చేస్తానని నూతన బీఆర్ఎస్ మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తనను గుర్తించి తనకు బాధ్యత అప్పగించిన జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగల అశోక్‌ల నాయకత్వంలో వికారాబాద్ మండలంలో బీసీల అందరినీ ఐక్యం చేయడానికి కృషి చేస్తాననని తెలిపారు.నారాయణపూర్ గ్రామ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ల సూచనలను తీసుకుంటూ ముందుకు వెళ్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన విషయంలో బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని,42% రిజర్వేషన్లు కల్పించినంకనే లోకల్ బాడీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్లాలని డిమాండ్ చేశారు.లోకల్ బాడీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బీసీ లాఅభివృద్ధిరి పాటుపడింది బీసీలను గుర్తించింది కేసీఆర్ ప్రభుత్వమేనని బీసీ సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అన్నారు.

# మండల కేంద్రంలో కె.వి.ఆర్ జన్మదిన వేడుకలు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): చౌడాపూర్ మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తమ యొక్క దృఢమైన సంకల్పాలను చేరుకోవడానికి ప్రోత్సహిస్తూ తమ వంతు సహాయంగా విద్యార్థులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ బందయ్య, రాజశేఖర్, వెంకటేష్, జనార్దన్, శివకుమార్, సంతోష్, నర్సింహులు, బాలరాజ్, నరేష్, మదన్,చెన్నయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఆకాశాన్నంటుతున్న పండ్ల ధరలు

## అయినా కొనుగోలు చేస్తున్న శివ భక్తులు





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహాశివరాత్రి భారతీయులకు ఎంతో ప్రత్యేకమైన పర్వదినం. ప్రతి శివాలయంలో శివోహం అనే మాటలతో భక్తి పారవశ్యంతో మునిగిపోతారు. జనులందరు ప్రతిచోట అభిషేకాలు, శివపార్వతుల కల్యాణాలు, పురాణ శ్రవణాలు, ఇవన్నీ ఒక వైపు అయితే, జాగారాలు చేస్తూ, ఉపవాసాలు ఉంటున్న భక్తులు కేవలం పండ్లు మాత్రమే స్వీకరిస్తూ, తమ భక్తి పారవశ్యాలను చాటుకుంటారు. ఈ నేపథ్యంలో బజార్లోగాని మార్కెట్లోగాని పండ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. డజన్ అరటి పళ్ళు 100 పై మాట. వాటర్ మిలన్ కొందామంటే గతంలో 10,15 కిలో ఉండేది. ఈ ఏడాది 20, 25 రూపాయలకు ఇచ్చిన ఒక వాటర్ మిలాన్ 100 పై మాటనే చెబుతున్నారు. యాపిల్ గతంలో 30, 40, రూపాయలకు ఒక పండు దొరికితే నాటికి 75 రూపాయలు పై మాట, గతంలో ఎవ్వరూ కొనుగోలు చేయని పది రూపాయలకు కిలో వచ్చే మోరంగడ్డ (తెలంగాణలో దెనుసు గడ్డ) కిలో 50, 70 రూపాయలు పలుకుతుంది. దీనితో భక్తులు కొనుగోలు చేయక మానడం లేదు. వ్యాపారులకు ఈ సందర్భంగా పంట పండినట్లే లెక్క వస్తుంది. నిన్న మొన్న హోల్సేల్ మార్కెట్లో కొనుగోలు చేసిన పండ్లను ఈ పర్వదిన శివరాత్రి సందర్భంగా మార్కెట్లో అమ్మడంతో వారికి రెండు మూడింతలు పండ్లు లాభాలు తెచ్చి పెడుతుండగా, భక్తులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నాయి. కనీసం ఏ పండు గతంలో ఐదు పది రూపాయలకు ఒకటి ఉంటే 15, 20 ,రూపాయల వరకు అమ్మకాలు కొనసాగిస్తూ భక్తులను దోపిడీకి గురి చేస్తున్నారు. ఏది ఏదైనా శివరాత్రి జాగరణ ఉండడం తప్పకపోగా ఉపవాసం ఉన్నవారికి కండ్లు బైర్లు కమ్మే విధంగా పండ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయనీ పలువురు మహిళలు మార్కెట్లలో గుసగుసలు వినపడుతున్నాయి.

# మీర్‌పేట్ ప్రజలకు పోలీసు వారు మహాశివరాత్రి శుభాకాంక్షలు

★ సీఐ నాగరాజ్ తో పాటు మీర్‌పేట్ పోలీసు బృందం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మీర్పేట్ సీఐ పోలీస్ బృందం మీర్పేట్ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభా కాంక్షలు తెలుపుతూ సిఐ నాగరాజు కొన్ని సూచనలు సూచించారు... దేవాలయాలకు మహిళలు ఒంటరిగా వెళ్లకుండా గుంపులు గుంపులుగా వెళ్లగ లరు. లేనిచో గొలుసు దొంగతనాలు చేసే నేరస్తులు బైక్ లో మీద , నడుచుకుంటూ వచ్చి మెడలోని పుస్తెలతాడులను గుంజుకొని పోయే అవకాశం ఉండొచ్చు జాగ్రత్త ఉండాలి అన్నారు. మహిళలు ఎల్లప్పుడూ వారి కొంగును బంగారు ఆభరణాలను కవర్ చేసే విధంగా వేసుకోగలరు. ఎవరైనా అనుమానంగా బైకుల మీదగాని, నడుచుకుంటూ మీ వెనకాల వచ్చినట్లు అనిపిస్తే వెంటనే 100 నెంబర్ కు లేదా మీర్పేట్ పోలీస్ స్టేషన్ నెంబర్ 87126 62646 ఫోన్ చేయగలరు. రద్దీగా ఉండే మార్కెట్లలో, పూల దుకాణాల వద్ద, పండ్ల దుకాణాల వద్ద సెల్ఫోన్ దొంగిలించే నేరస్తులు, సెల్ ఫోన్ లను ఎల్లప్పుడూ మీ చేతిలోనే పట్టుకోగలరు. ఎట్టి పరిస్థితుల్లోనూ పై జేబులో హ్యాండ్ బ్యాగుల్లో పెట్టుకోవద్దనీ తెలిపారు. ఒకవేళ మీ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగిలించినచో వెను వెంటనే కస్టమర్ కేర్ కి ఫోన్ చేసి నెంబర్ బ్లాక్ చేయగలరు. మీ యు పి ఐ , బ్యాంకు ఏటీఎంలను బ్లాక్ చేసుకోగలరు. లేనిచో మీ సిమ్ కార్డు ద్వారా ఫోన్ పే, గూగుల్ పే నుండి పేటీఎంలో ద్వారా డబ్బులు కాజేసే అవకాశం ఉంటుందన్నారు. వెను వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగలరనీ మీర్పేట్ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు సూచనలు తెలిపారు.

# అయ్యా సాగర క్షేత్రంలో టాస్క్ సీఓఓ ప్రత్యేక పూజలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26 )ఆమనగల్లు మండలం రాంనుంతల అయ్యా సాగర క్షేత్రంలోని త్రిపురాంతకేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పరమశివునికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించిన ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయంలో పూజలు చేసినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శైవ క్షేత్రాలలో కల్యాణోత్సవాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, అభినవ్ రెడ్డి, పంచాక్షరి, శ్రీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లార్డ్స్ హై స్కు ల్లో పాఠశాలలో 2025 వార్షికోత్సవం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మల్లాపూర్ లో ఉన్న లార్డ్స్ హై స్కూల్ రీథమ్ 2025 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ లో లార్డ్స్ ఉన్నత పాఠశాలలో రీథమ్ 2025వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యజమాన్యం తోపాటు స్కూల్ ప్రిన్సిపాల్ సిబ్బంది ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి లతో ప్రముఖ ఆర్సిఐ డిఆర్డిఓ శాస్త్రవేత్త శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ... ప్రతి పిల్లవాడు ఏకాగ్రత కోల్పోకుండా అన్ని కష్టాలు ఎదుర్కొంటూ తమ అపజయాలను మెట్లుగా మార్చుకుంటూ విజయశిఖరాలు చేరుకోవాలని కోరుకున్నారు. కొన్ని ఉత్తమమైన ఉదాహరణలతో పిల్లలకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎక్స్ వార్డ్ కౌన్సిలర్ దండు గణేష్ యువజన పొలిటిషన్ బోర్ర మాధవరెడ్డి, మహేశ్వరం మిడియా కోఆర్డినేటర్ సిల్వర్ సాంబశివ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... తల్లిదండ్రులు లార్డ్స్ యజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకంతో ప్రోత్సహిస్తున్నారని అధ్యాపక బృందం అహర్నిశల కృషి వల్ల పిల్లలు పట్టదాలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే

## కొనగట్టు శివాలయంలో శివలింగానికి అభిషేకం చేసిన ఎమ్మెల్యే





చేవెళ్ల, మేజర్ (ఫిబ్రవరి 26)మహాశివరాత్రి సందర్భంగా చేవెళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కొనగట్టు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం లో పాల్గొని శివలింగానికి అభిషేకం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాశివరాత్రి పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని దేవస్థానం ధర్మకర్తకు సూచించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త వామనచార్యులు, కొనగట్టు శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ సున్నపు వసంతం ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు అగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు మంగలి యాదగిరి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి జంగారెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.

# కీసరగుట్టంతా శివనామస్మరణే...

- శివనామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు
- రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
- జాతరలో పోలీసుల బందోబస్తు





కీసర, మేజర్ న్యూస్, (ఫిబ్రవరి, 26):"హరహర మహాదేవా శంభో శంకర" అంటూ శివనామ స్మరణతో కీసరగుట్ట పరిసర ప్రాంతమంతా భక్తులతో పులకించిపోయింది. మహాశివ రాత్రి పురస్కరించుకుని భక్తులు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి కీసరగుట్ట దేవస్థానంకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు భక్తులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



**కన్నుల పండువగా శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వార్ల కళ్యాణం**

శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా జరిగింది. ప్రభుత్వ పరంగా స్వామివారికి పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దంపతులు, మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి దంపతులు అందజేశారు. పట్టు వస్త్రాలను అలంకరించిన వేద పండితులు కన్నుల పండువగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జడ్పి చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఆలయ ట్రస్టీ బోర్డు సభ్యులు,ఫౌండర్ ట్రస్టీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**స్వామివారి సేవలో ప్రముఖులు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామివారి దర్శనానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, భాజపా రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్, పలువురు రాజకీయ ప్రముఖులు, న్యాయమూర్తులు, అధికారులు హాజరయ్యారు. యాగశాలలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ప్రముఖులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని, ఆశీర్వచనాలను అందించారు.







# భక్తులతో కిక్కిరిసిన కొనగట్టు క్షేత్రం

-అంగరంగవైభవంగా శివపార్వతుల కళ్యాణం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26): కొనగట్టు శ్రీ బ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ బ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు కొనగట్టులోని శ్రీ బ్రమరాంభికా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తులు పూజలు చేసి ఉపవాస దీక్షలు విరమించి శివుడిని దర్శించుకున్నారు. తమ కొర్కెలు తీర్చాలని భక్తిశ్రద్ధలతో భగవంతున్ని వేడుకున్నారు. కొనగట్టు శివాలయంలో భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కొనగట్టు శ్రీ బ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మెన్ సున్నపు వసంతం, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి దంపతులు, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి దంపతులు, భక్తులు, మహిళలు కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయంకు ఉపవాస దీక్షలు విరమించేందుకు వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మెన్ సున్నపు వసంతం, పూజారి సురేష్ పంతులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు మైసిగండిలో ఘనసత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): కడ్తాల్ మండలం మైసిగండిలో బుధవారం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఘనసత్కారం లభించింది. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతి పరిధిలోని మల్లప్పగుట్టలో దైవదర్శనానికి వెళ్తున్న స్పీకర్‌కు మైసిగండిలో కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైసిగండి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట జాతరలో చలివేంద్రం ఏర్పాటు

- మహాశివరాత్రి భక్తులకు స్వచ్ఛందంగా మంచి నీటిని అందిస్తున్న అది జాంబవ అరుంధతి సేవా సమితి



**కీసర,మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 25):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీసర మండల అది జాంబవ అరుంధతి సేవా సమితి స్వచ్ఛందంగా చలివేంద్రం ఏర్పాటు చేసింది. పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని కీసరగుట్ట గురుకుల పాఠశాల సమీపంలో చలివేంద్రంను కీసరగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మొరుగు ముత్యాలు మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జాతరలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు, క్రీడాకారులు, వివిధ శాఖల అధికారులు, వాహనదారులు పెద్దయెతున్న విచ్చేసి వారి దాహార్తిని తీర్చుకున్నారు. పార్కింగ్ స్థలం నుండి పై ఆలయం వరకు సుమారు కిలోమీటర్ పై ఉండగా భక్తుల ఇబ్బందులను గుర్తించి గురుకుల పాఠశాల వద్ద అది జాంబవ అరుంధతి సేవా సంఘం చలివేంద్రం ఏర్పాటు చేయడంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జాతర ముగిసే వరకు తమ చలివేంద్రం ఉంటుందని, ప్రతి యేడు తమ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం, అన్నదాన కార్యక్రమాలు బ్రహ్మోత్సవాల్లో నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో కీసర మండల అది జాంబవ అరుంధతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింగ్ రావు మాదిగ, సభ్యులు మంచాల పెంటయ్య మాదిగ, ఎడ్ల బాలయ్య మాదిగ, కొమ్ము సుదర్శన్ మాదిగ, చినింగని మల్లేష్ మాదిగ, కర్రె గణేష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, చొక్కాపురం శ్రీరాములు మాదిగ, శీలం మల్లేష్ మాదిగ, బందెల పరమేష్ మాదిగ పలువురు పాల్గొన్నారు.



# సమాజహితానికి పాటుపడేవారికి దైవానుగ్రహం సిద్ధిస్తుంది

▶▶ కడ్తాల్ మండలం మర్రిపల్లి సత్యాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్టాపణోత్సవం

▶▶ ముఖ్య అతిధిగా హాజరైన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): సమాజహితానికి పాటుపడేవారికి దైవానుగ్రహం తప్పక సిద్ధిస్తుందని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రజలందరి సుఖశాంతిని కాంక్షించి ప్రతిఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం మర్రిపల్లి గ్రామంలో బుధవారం సత్యాంజనేయస్వామి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టాపణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయనిర్వాహకులు, వివిధ గ్రామాల నాయకులు, భక్తులతో కలిసి ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయనిర్వాహకులు, నాయకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరి మేలును కాంక్షించి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తాండాలలో దేవాలయాల నిర్మాణం, మర్మత్తులతో పాటు విద్యార్థులకు తోడ్పాటు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాల కల్పనకు జాబ్‌మేళాలు, పేదల సంక్షేమార్ధం వివిధ అభివృద్ధి పనులు చేపడుతూ విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సత్యాంజనేయస్వామి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాలకుర్ల యాదయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బాలమోని నారయ్య గౌడ్, సురిగి జంగయ్యగౌడ్, మారమోని రాములు, సురిగి యాదయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, మల్లయ్య గౌడ్, ఉడుతల యాదయ్యగౌడ్, రాజు, గౌతం, మహేష్, యశ్వంత్ రెడ్డి, ఈర్లపల్లి చందు, లక్ష్మన్, రాఘవేందర్, గడిగే శివ, బాలమోని శివ, శివ,అజీజ్, గ్రామస్తులు,ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### చౌదరి గూడెం మండల కేంద్రములో నీలకంఠ స్వామి దేవాలయములో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





జి లే డు- చౌదరుగుడ. మేజర్ న్యూస్:(పిబ్రవారి 26): మండల కేంద్రము లో నీ నీల కంట స్వామి దేవాలయము లో శివరాత్రి రోజున ఉపవాస దీక్ష భక్తులకు జాన్ ద్రా సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. దేవాలయ ఆవర ణలో సంగ ప్రతిని ధులు పాల్గొన్నారు. అనంత`రము సంగాస బులు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా. సేవ కార్యక్రమాలు జరుపుకోవడం ఏ నతో సంతోషకరమని తెలిపారు. భక్తుల నమ్మ కా నీ. మరింత పరిపుష్టి. చేయడము. సమాజములో సేవాభావం పెంపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజిం చా రని. భక్తులు ఎంతొ సంతోషము వేక్తము చేశారు.

# శంభో శంకరా...

## శివ నామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

★ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సమితాఇంద్రారెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కెఎల్ఆర్, బిఎస్ఆర్, శ్రీరాములు యాదవ్ ★ భక్తులతో కిటకిటాడిన ఆలయాలు









మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26): సర్వజనులకు శుభాలనిచ్చేడి శుభంకరుడైన శివుడు .దేవతలకు దేవుడై మహాదేవుడయ్యాడు,క్షీరసాగర మథనంలో విషాన్ని తనగళంలో నిలిపిన శివుడు నిద్రిస్తే ఒళ్లంత వ్యాపిస్తుందని దేవతలు ఐదు జాముల పాటు ఆడిపాడి శివుణ్ని మేల్కొనేలా చేసిన రోజే శివరాత్రి

మండంలోని అన్ని గ్రామలతో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీలోని అన్ని ఆలయాలలో శివనామా స్మరణతో మారుమ్రెగాయి. ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలడాయి. మహేశ్వరం శ్రీశివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాష్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు కౌశిక్‌రెడ్డిలు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని తెలిపారు. భగవంతు ఆశీస్సు అందరి పైన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమీటి ఛైర్మన్ అల్లే కుమార్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, కూన యాదయ్య, సుదర్శన్ రెడ్డి, పోతర్ల సుదర్శన్ యాదవ్, యాధిష్,ప్రభాకర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సునితాఆంధ్యనాయక్,కాకీ ఈశ్వర్, మునగాపాటి నవీన్, ఆనందం, శ్రీకాంత్, కుమార్, బాల్‌రాజ్ కమిటీ సభ్యులు పోతర్ల తిరుపతయ్య యాదవ్,ఎం రాకేష్, శంకర్, నరేష్, సాయిలు, శ్రీశైలం, సువర్ణ, కార్యనిర్వాహణాధికారి మురళీ కృష్ణ విరేశం పంతులు తదితరులు పాల్గొన్నారు.



### రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్‌గా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ – కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు - మహిళా వ్యాపారవేత్తలకు వినూత్న వేదిక




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (WISE) 2025 ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. ఈవెంట్‌లో బీ2బీ ఎక్స్‌పో, ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు ఉంటాయి. %మీావీజు% మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గ్లోబల్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. నౌకాదళం, రైల్వేలు, అపోలో హాస్పిటల్స్, ఎన్ఎండీసీ వంటి 40కి పైగా కార్పొరేట్ కంపెనీల ప్రొక్యూర్మెంట్ టీమ్స్ ఇందులో పాల్గొననున్నాయి. ఈ సదస్సులో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 108 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు ‘శక్తి’ అవార్డులు అందజేయనున్నారు. సంస్థాపక డైరెక్టర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఇది మహిళా వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్, వ్యాపార విస్తరణ కోసం ఒక గొప్ప వేదిక అవుతుందన్నారు.